క్లుప్తంగా

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతి



లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టడంతో పాటు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చినట్లు డెమొక్రటిక్ పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను తెలిపారు. అందులో భాగంగా ప్లస్ టు జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులకు ప్రిన్సిపాల్స్‌గా , జిల్లా పరిషత్ పీజీటీలకు పూర్తిస్థాయి వేతన స్కేల్‌తో పదోన్నతులు కల్పిస్తామని తెలియచేసినట్లు పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను నగరంలోన తన క్యాంపు కార్యాలయంలో కలిసి ఉపాధ్యాయులకు సంబంధించి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తమ సమస్యలపై మంత్రి బొత్స సత్యనారాయణ సానుకూలంగా స్పందించడంపై శ్రీను కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంది వెంకట రమణ కూడా ఉన్నారు.

ఘనంగా జ్ఞాన సరస్వతి విగ్రహ ప్రతిష్ట



హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక ఇందిరానగర్‌లోని శ్రీసత్య సాయిబాబా మందిర ప్రాంగణంలో జ్ఞాన సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. విగ్రహ దాతలు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మాధవి దంపతులచే వేదపండితులు విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ముందుగా అష్టోత్తర శతనామాలతో పాదుకా పూజ, శాంతి హోమం జరిగింది. విగ్రత దాతల చేతుల మీదగా జ్ఞాన సరస్వతి అమ్మవారిని ప్రతిష్ఠించారు. కొమరగిరి చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, గరికపాటి రామకృష్ణ, బాల సాయిజ్యోతి పాల్గొన్నారు.

సరస్వతీదేవిగా అమ్మవారు



సిద్ధార్థ ప్రాంగణంలో సరస్వతీదేవిగా అమ్మవారు



వాసవీ సేవా సంఘంలో సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు



మహాశక్తి దేవస్థానంలో సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు



త్రిశక్తి పీఠంలో మహాసరస్వతీ దేవి అలంకారంలో కాళీమాత అమ్మవారు



త్రిశక్తి పీఠంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



సిద్ధార్థలో సామూహిక కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న దసరా మహోత్సవాల్లో ఆరో రోజు అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మూలనక్షత్రం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. దీంతో ఉత్సవాలు నిర్వహిస్తున్న ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. ప్రతిరోజూ నిర్వహిస్తున్న గణపతి పూజ, గోపూజ, శత చండీ హోమంలో దంపతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన శాంతిక ళ్యాణం, పల్లకీసేవ కునల పండువగా నిర్వహించారు. పల్లకీ మోసేందుకు భక్తులు ఆసక్తి చూపారు. మధ్యాహ్నం సేవల్లో పాల్గొన్న వారికి అన్నప్రసాద వితరణ జరిపారు. సాయంత్రం సామూహిత సహస్ర లలిత పారాయణం, నీరాజన మంత్ర పుష్పాలు వంటివి ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. బృందావనకాలనీలోని అనంత్ డైమండ్స్ వద్ద దసరా మహోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారిని శ్రీసరస్వతీదేవి అలంకారంలో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. మూలనక్షత్రం రోజున అమ్మవారి తీర్థప్రసాదాలను పెద్దసంఖ్యలో భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ అధినేతలు జాస్తి వెంకట భానుప్రకాష్, పద్మప్రియలు పాల్గొన్నారు.

సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు

కృష్ణలంక(విజయవాడతూర్పు): దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా కృష్ణలంక, మెట్లబజార్‌లోని వాసవీ సేవా సంఘంలో అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయ దంపతులు అమ్మవారికి సామూహిక కుంకుమ అర్చనలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని వేలం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మానేపల్లి మాణిక్యాలరావు, గొంట్లా రామ్మోహనరావు, కోశాధికారి చందలూరి వెంకట సుబ్బారావు, గౌరవ సలహాదారుడు మట్టా సుబ్బారావు, పచ్చిపులుసు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. రాణిగారితోటలోని శ్రీ మహాశక్తి దేవస్థానంలో అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు అధ్వర్యంలో అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని శ్రీకాళీమాత అమ్మవారి దేవస్థానం(త్రిశక్తిపీఠం)లో కాళీమాత అమ్మవారు మహాసరస్వతీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మూలా నక్షత్రం సందర్భంగా వందలాది మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కూచిపూడి నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జగదీష్‌కుమార్, పుల్లయ్య, ఆధ్యాత్మిక సలహాదారుడు భారతుల విజయకిరణ్, సూపరింటిండెంట్ మధుసూదనరావు, ఆలయ అర్చకులు వ్యాకరణం శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతిదేవి అలంకారంలో దర్శనం..

ఆటోనగర్(విజయవాడతూర్పు): దర్శిపేటలో వేంచేసిఉన్న రాజరాజేశ్వరి లలితా పరమేశ్వరి అమ్మవార్ల దేవస్థానంలో దసరా శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. సరస్వతిదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉభయదాతలు కానూరు బసవపున్నారావు, వెంకట ధనలక్ష్మి ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలు చేశారు. మూల నక్షత్రం సందర్భంగా చదువుల తల్లి సరస్వతి అమ్మవారి పూజా అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం విజయవాడ నాట్యవేద అకాడమీ ఆఫ్ మ్యూజిక్, డ్యాన్స్ భరత నాట్యం, కూచిపూడి నాట్యం ప్రదర్శనలు చేయించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఆవుల నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

ఆటోనగర్(విజయవాడతూర్పు): దత్తపీఠంలోని సరస్వతి దేవాలయంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పండితులు సరస్వతి అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులతో స్వయంగా సరస్వతి అమ్మవారికి అభిషేకం చేయించారు. పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. మరకతరాజరాజేశ్వరి అమ్మవారికి సాయంత్రం గారెలు మహా నివేదన చేశారు. భక్తులందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు.



దర్శిపేటలో పూజలు చేస్తున్న భక్తులు



టిక్కిల్‌రోడ్డులోని అనంత్ డైమండ్స్ వద్ద ప్రసాదాల వితరణ



సిద్ధార్థ ప్రాంగణంలో పల్లకీసేవ నిర్వహిస్తున్న దృశ్యం



పిల్లలతో అక్షరాభ్యాసం చేస్తున్న దృశ్యం











కనులపండువగా మహోత్సవాలు

ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ సన్నిధిలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కొండంతా కనులపండువగా మారింది. మూలా నక్షత్రం రోజైన శుక్రవారం అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖలకు చెందిన అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. అమ్మవారిని కనులారా దర్శించుకొని ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. సరస్వతీదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారి సన్నిధిలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు. కళావేదికపై నిర్వహించిన వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ









దసరా ఉత్సవాల్లో క్యూలైన్లు పరిశీలన



క్యూలైన్‌లు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

లబ్బీపేట(విజయవాడతూర్పు): మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారిని సామాన్య భక్తులు త్వరగా దర్శనం కల్పించేలా మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం ఆయన కొండ కింది భాగం నుంచి క్యూలైన్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించి భక్తుల రద్దీని క్రమపద్ధతిలో నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే భక్తుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు అక్కడే ఉన్న అధికారులను సమాయత్తం చేశారు. మరుగుదొడ్లు, ఆలయ పరిసర ప్రాంతాలు, రోడ్లు, క్యూలైన్‌లు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నిరంతరం క్యూలైన్‌లో ఉన్న భక్తులకు తాగు నీరు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. విజయ దశమి వరకూ అధికారులందరూ వారికి కేటాయించి స్థలాల్లో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. నగరంలోని సీతమ్మ వారిపాధాలు, శనీశ్వర స్వామి ఆలయం, దుర్గా ఘాట్, పద్మావతి ఘాట్, భవానిపురం పున్నమి ఘాట్‌లను శుక్రవారం ఉదయం కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సిబ్బంది తో కలిసి పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఘాట్లో పారిశుద్ధ్యాన్ని నిర్వహించేందుకు ఆదేశాలిచ్చారు. కృష్ణవేణిఘాట్‌లోని కన్వేయర్ బెల్ట్ ను పరిశీలించి కన్వేయర్ బెల్ట్ చుట్టూ బ్యారిగేట్లు ఏర్పాటు చేయాలనీ అధికారులను సూచించారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కేవీ సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, డెప్యూటీ సిటీ ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు జగనన్న సురక్ష

కలెక్టర్ రాజాబాబు

పెనమలూరు: నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధి కార్మికనగర్‌లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో పేదలు వైద్యానికి ఎంతో ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి పేదలు అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడకూడదని జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లాలో ఇప్పటికే 317 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి దాదాపు 1.70 లక్షల మందికి టోకెన్లు ఇచ్చి వైద్య పరీక్షలు చేశారని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడుతున్న వారికి వైద్యం, శస్త్ర చికిత్సలకు రిఫరల్ ఆస్పత్రులకు పంపి వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. వైద్య సిబ్బందిని ఇంటింటికీ పంపి వారి ఆరోగ్య సమస్యలు గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. 7రకాల ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే పార్థసారథి పేదలకు మందులు పంపిణీ చేశారు. చిరుధాన్యాల స్టాల్‌ను పరిశీలించారు.

మనోహరం కూచిపూడి నృత్యం

విజయవాడ కల్చరల్: బ్రహ్మోత్సవాల్లో భాగంగా లబ్బీపేట వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం డాక్టర్ వేదాంతం పార్థసారథి బృందం ప్రదర్శించిన నర్తశాల నృత్య రూపకం మనోహరంగా సాగింది. రచన దర్శకత్వం డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి. కళాకారులను నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు.